19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 పేజీలు : 8

## జిల్లా పరిధిలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 27 :** జగిత్యాల జిల్లాలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు, ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి ఎస్పీ



భద్రత పరమైన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఇన్స్పెక్టర్లు వేణు గోపాల్, కృష్ణారెడ్డి ఉన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

◆జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ 70.46 శాతం

◆ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ 92.43 శాతం


◆ఓటుహక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 27 :** జగిత్యాల జిల్లాలో గురువారం పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుండే ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి పెద్ద సంఖ్యలో పోలింగ్ స్టేషన్ల వద్ద బారులు తీరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో 188వ పోలింగ్ స్టేషన్లో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ దంపతులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో పురాణిపేట ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ స్టేషన్లో ప్రస్తుత పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి తన



కుటుంబసభ్యులతో ఓటుహక్కును వినియోగించుకున్నారు. పురాణిపేట ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ స్టేషన్లో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తన కుటుంబసభ్యులతో కలసి పట్టణంలోని పురాతన పాఠశాల పోలింగ్ స్టేషన్లో ఓటుహక్కును వినియోగించుకున్నారు. జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు టి.విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి దంపతులు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. విస్మాత రెడ్డిలు పురాతన పాఠశాల పోలింగ్ స్టేషన్ లో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

2లో





## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్,
## ఎమ్మెల్సీ "పట్టా"దారెవరో?

◆బాక్సుల్లో అభ్యర్థులభవితవ్యం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 27 :** ఉమ్మడి కరీంనగర్,మెదక్, నిజా మాబాద్,ఆదిలాబాద్,జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ స్థానానికి గురువారం జరిగిన ఎన్నికల పో లింగ్ ప్రశాంతంగా ముగిసింది. పట్టభద్ర ఓటర్లు అభ్యర్థుల గెలుపు, ఓటములను బ్యాలట్ బాక్సుల్లో భద్రపరిచారు. ఓట్ల లెక్కింపు చేస్తే ఎమ్మెల్సీ "పట్టా ధార్"ఎవరోతెలనుంది.ఎమ్మెల్సీ స్థానం నుండిఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు పోటీచే సి నప్పటికీ ప్రధానంగాముగ్గురు నలుగురి మద్యేపోటీఉన్నట్లు పోలింగ్ సరళినిబట్టితెలుస్తుంది.మొత్తం ఉమ్మడి జిల్లాలనియోజ కవర్గం లో 40.61శాతంపోలింగ్ నమో దుఅయినట్లుతెలుస్తుంది.ప్రధాన రాజకీయపార్టీలమద్దతు తో పోటీలో నిలిచిన అభ్యర్థులు పోలింగ్

2లో

## అన్ని రంగాల్లో
## కాంగ్రెస్ ప్రభుత్వం నైపుణ్యత చాటుతోంది

◆రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 27 :** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో నైపుణ్యత చాటుకుంటూ ఉందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి జిల్లా శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మాదాపూర్ లో "హెచ్ సీఎల్ టెక్నాలజీస్ గ్లోబల్ డెలివరీ సెంటర్" ప్రారంభోత్సవంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు.అన్ని రంగాల్లో నైపుణ్య మానవ వనరుల కోసం ప్రపంచం మొత్తం తెలంగాణ వైపు చూసేలా చేయడమే మా లక్ష్యం. ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రజా ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుంది శ్రీధర్ బాబు అన్నారు.




అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో స్కిల్ యూనివర్సిటీ నీ ఏర్పాటు చేశాం. ఆనంద్ మహీంద్రా లాంటి ప్రముఖుల ను ఈ యూనివర్సిటీ నిర్వహణలో భాగస్వామ్యం చేశాం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులను రూపొందిస్తూ... పరిశ్రమలకు అవసరమైన స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ను అందిస్తున్నాం అని పేర్కొన్నారు.. స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ కోసం తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్సిటీ నిర్వహణలో హెచ్ సీఎల్ టెక్నాలజీస్ కూడా భాగస్వామ్యం కావాలని మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాల న్నది మా

2లో

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

◆ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్త్ ఏక్కా

◆పట్టభద్రుల స్థానానికి 68.50%, ఉపాధ్యాయుల స్థానానికి 94.42% పోలింగ్ నమోదు

◆రామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగుండం) ఫిబ్రవరి 27 :** పెద్దపల్లి జిల్లాలో పట్ట భద్రులు, ఉపాధ్యాయుల



శాసనమండలి సభ్యుల ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్త్ ఏక్కా అన్నారు.గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్త్ ఏక్కా , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉన్న పట్టభద్రులు, టీచర్స్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్త్ ఏక్కా మాట్లాడుతూ, జిల్లాలోని 50 పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసాయని, సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్

2లో

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ



**చురకలు విలేకరి, బీర్ పూర్, ఫిబ్రవరి 27 :** బీర్ పూర్ మండల కేంద్రంలోని పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ తీరును నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 27 :** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో గురువారం పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉపాధ్యాయులు 19 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రులు 778 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు భద్రత చర్యలు చేపట్టారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**మొదటి పేజీ తరువాయి...** ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షించామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరిగిందని, గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో పురుషులు 13098 మంది, మహిళలు 8160 మొత్తం 21259 మంది ఓటర్లు అనగా 68.50% శాతం, టీచర్స్ ఎన్నికలలో పురుషులు 611 మంది, మహిళలు 438 మొత్తం 1049 మంది ఓటర్లు అనగా 94.42 శాతం పోలింగ్ జరిగిందని ఆయన తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కరీంనగర్ లో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించామని అన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ రామగుండం లోని సేక్రేడ్ హర్ట్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ పర్యటనలో రామగుండం తాహసిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



**మొదటి పేజీ తరువాయి...** డా. బోగ శ్రావణి కుటుంబసభ్యులతో కలసి పురాతన పాఠశాల పోలింగ్ స్టేషన్ లో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ తమ కుటుంబసభ్యులతో కలసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్, ఎమ్మెల్సీ "పట్టా"దారెవరో?

**మొదటి పేజీ తరువాయి...** అనంతరం తమకున్న విజయావకాశాలపై అంచనాలు వేసుకొని గెలుపుపై దీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ నుండిపోటీ లో ఉన్న అలఫోర్స్ విద్యాసంస్థ ల అధినేత వి, నరేందర్ రెడ్డి, బీ జేపీ నుండి పోటీలోనున్న అంజి రెడ్డి, బిఎస్పినుండిపోటీలో నున్న ప్రసన్న హరికృష్ణ, ట్రాస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, మరికొంతమంది అభ్యర్థులు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికి కాంగ్రెస్, బీజేపీ, బిఎస్పీ అభ్యర్థుల మధ్య నే ప్రధాన పోటీ ఉన్నట్లుపోలింగ్ సరళిని బట్టి తెలుస్తుంది. పట్టభద్ర ఓటర్లు ఎక్కువ సంఖ్యలోఅభ్య ర్థులుఉండడంతో మొదటి, రెండవ, మూడవ ప్రాదాన్యత ఓట్లవ రకే పరిమితమయ్యారని, అది కేవలం ప్రధాన రాజకీయ అభ్య ర్థుల కే



తమ ఓటు వినియోగిం చినట్లు పట్టభద్రుల ఓటర్ల మనో గతం బట్టి తెలుస్తుంది. కాంగ్రెస్, బి ఎస్పీ మధ్యనే పోటీ ఉంటుం దని కొందరు, బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే గట్టి పోటీ ఉండబోతుందని మరికొందరు పట్టభద్ర ఓట ర్లు ముచ్చటించుకోవడం బట్టి చూస్తే ప్రధాన రాజకీయపార్టీల అభ్యర్థుల మద్యే పోటీ ఉండబో తుందని తెలుస్తుంది. పోటీలో అభ్యర్థులు ఎక్కువసంఖ్యలో ఉండడం బ్యాలెట్ సైజ్ పెద్దగా ఉండడం, బ్యాలెట్ క్లియర్ గా లేకపోవడంతో కొంతమంది కొత్త ఓటర్లు ఇబ్బంది పడ్డారు. ప్రధాన బ్యాలట్ ద్వారాఅభ్యర్థులుప్రచారం నిర్వహించకుండాకేవలం వారి క్రమసంఖ్య, ఫోటోకలిగిన బ్యా లట్ ద్వారా మాత్రమే ప్రచారం చేయడంతో పోలింగ్ స్టేషన్ లో ప్రధాన పెద్ద బ్యాలట్ చూసి తిక మక పడ్డట్లు తెలుస్తుంది. దీనితో కొంతవరకు ఓట్లు చెల్లకుండా పో యే అవకాశం లేకపోలేదు. జగి త్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం లోని పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లో 896 మంది ఓట ర్లు ఉండగా, 617 ఓట్లు పోలు కాగా, 68.86 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. ప్రధాన పార్టీల అభ్యర్థుల మద్యే పోటీ ఉండడంతో ఓటింగ్ సరళిని బట్టి అభ్యర్థులకు గెలుపుపై లెక్కలు వేసుకొంటుండగా ఓటర్లువారి భవితవ్యాన్ని భాక్సుల్లో భద్రపరిచారు. పట్టభద్రులు ఎవరికి పట్టం కట్టారో మార్చి మూడున ఓట్ల లెక్కింపుతో బయటపడనుంది.

# అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నైపుణ్యత చాటుతోంది

**మొదటి పేజీ తరువాయి...** లక్ష్యం. ఇది అంత తేలికైన విషయం కాదు. కానీ... మేం చిత్తశుద్ధితో కృషి చేసి... ఈ లక్ష్యాన్ని చేరుకుంటాం. ఈ లక్ష్య సాధనలో ఐటీ రంగం కీలక పాత్ర పోషించాలని కోరుతున్నా ఐటీ పరిశ్రమలు సాంప్రదాయబద్ధంగా కాకుండా ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా కొత్తగా ఆలోచించాల్సిన అవసరముంది అన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)ను గ్లోబల్ వాల్యూ సెంటర్లు మార్చుతాం. వీటిల్లో తెలంగాణ యువత అధిక సంఖ్యలో ఉద్యోగావకాశాలు దక్కించుకునేలా వారిని తీర్చి దిద్దే బాధ్యత మాపై ఉందని అన్నారు. ఎఐ, మెషీన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో తెలంగాణ ను హబ్ గా మారుస్తాం. ఈ టెక్నాలజీస్ లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అండగా ఉంటాం అని అన్నారు. త్వరలోనే క్వాంటం కంప్యూటింగ్ లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ప్రారంభించబోతున్నాము. ఇందుకోసం ఇప్పటికే స్విట్జర్లాండ్ కి చెందిన దిగ్గజ సంస్థతో ఒప్పందం చేసుకున్నాం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో నే ఐటీ రంగం అభివృద్ధి చెందింది. ఇందుకు 1992 లోనే పునాది పడింది. అప్పట్లో ఏర్పాటు చేసిన సాఫ్ట్ వేర్ టెక్నాలజీ పార్క్ ఐటీ రంగం అభివృద్ధి కి మార్గ నిర్దేశనం చేసింది. ఈ స్ఫూర్తితో హైదరాబాద్ ను ఐటీ రంగంలో మరింత ముందుకు తీసుకెళ్తాం అని పేర్కొన్నారు. హైదరాబాద్ నూతన ఆవిష్కరణలకు హబ్ గా మారింది. ఇటీవలి కాలంలో ఇక్కడి నుంచి 15 పేటెంట్స్ రావడం సంతోషకరం. యావత్తు ప్రపంచం టెక్నాలజీ అంటేనే హైదరాబాద్ వైపు చూసేలా చేస్తాం అని అన్నారు. హెచ్ సీ ఎల్ టెక్నాలజీస్ సాధించిన ప్రగతి తెలంగాణ కు గర్వకారణం. ఈ నూతన క్యాంపస్ ద్వారా కొత్తగా 5వేల మందికి ఉద్యోగాలు యువతకు దక్కనున్నాయి అని అన్నారు.

# కరీంనగర్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

**-ఓటింగ్ సరళి పర్యవేక్షణ**
**-సమర్థవంతంగా జిల్లా కలెక్టర్ ఎన్నికల నిర్వహణ అధికారుల సమన్వయంతో పోలింగ్ ప్రక్రియ విజయవంతం**
**-పకడ్బందీగా పోలీస్ బందోబస్తు**

**ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్**

కరీంనగర్ లోని ముక్రంపురలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రాడ్యుయేట్ ఎన్నికల పోలింగ్ స్టేషన్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి క్యూ లైన్ లో వెళ్లి గ్రాడ్యుయేట్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదే పోలింగ్ కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తన గ్రాడ్యుయేట్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో కలెక్టర్ అధికారులకు, ఎన్నికల సిబ్బందికి అభినందనలు తెలిపారు.



**మూడో తేదీన ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు..**

**పకడ్బందీగా అధికారులు ఏర్పాట్లు..**

ఈనెల మూడో తేదీన సోమవారం రోజున ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. కరీంనగర్ లోని బిఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియం ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపడుతున్నారు. కౌంటింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించడానికి ఇప్పటికే అధికారులకు సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు కౌంటింగ్ నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పటిష్టమైన బందోబస్తు మధ్య ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు జరగనుంది.

**ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు**

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి గురువారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రముఖ నాయకులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకున్నారు నగరంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రముఖ న్యాయవాది కొండాడి సుధాకర్ రావు ఎంఐఎం మాజీ కోఆప్షన్ సభ్యురాలు రాఫియా సుల్తానా తో పాటు పలువురు ఓటు హక్కును వినియోగించుకున్నారు హుస్నాబాద్ లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు మానకొండూరు మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి తోపాటు జిల్లా పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి సైతం తల ఓటు హక్కును వినియోగించుకున్నారు నగరంలోని వివిధ పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ సరలిని బందోబస్తును పోలీసు కమిషనర్ మహంతి పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ పండిలాసపతి సామాన్యులరాలిలా క్యూ లైన్ లో నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయం ఖాయం

**- బీజేపీ సీనియర్ నేత డాక్టర్ చిట్నేని రఘు**
**- మెట్ పల్లిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు వినియోగించుకున్న డాక్టర్ రఘు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఫిబ్రవరి,27 :** 2025 పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ బీజేపీ అభ్యర్థులు ఇద్దరూ విజయం సాధించడం ఖాయమని బీజేపీ సీనియర్ నేత డాక్టర్ చిట్నేని రఘు అన్నారు. గురువారం పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జరిగిన పోలింగ్ లో మెట్ పల్లి పట్టణంలోని డీఎస్పీ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తరపున పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి కొమురయ్య పోటీలో ఉన్నారని తెలిపారు. వారిద్దరి గెలుపు కోసం తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రుల ఓటర్ల ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలు వివరించారని పేర్కొన్నారు. తమ పార్టీకి పట్టభద్రుల ఓటర్ల నుంచి మంచి స్పందన లభించిందని గుర్తు చేశారు. విద్యావంతులు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేశారని తెలిపారు. తమ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్యలు అత్యధిక మెజార్టీతో గెలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందిస్తున్న పాలనను గమనిస్తున్న యువత బీజేపీ వైపే మొగ్గు చూపుతున్నారని అన్నారు. భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం కానుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని, డబుల్ ఇంజన్ సర్కారును తాము ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. కాగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలు తమ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఓటర్లందరూ తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ కు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకున్నారని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేసినందుకుగాను ఇటు పోలీసు అధికారులకు, అటు పోలింగ్ అధికారులకు, పట్టపధ్రులకు భారతీయ జనతా పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఆయన వెంట కోరుట్ల నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, రఘన్న యువసేన అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన డాక్టర్ చిట్నేని రఘు



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, ఫిబ్రవరి,27 :** పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ - 2025ను మెట్ పల్లి డివిజన్ కేంద్రంలో గురువారం బీజేపీ సీనియర్ నేత డాక్టర్ చిట్నేని రఘు గారు పరిశీలించారు. ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మెట్ పల్లి డివిజన్ కేంద్రంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సందర్శించారు. అక్కడ జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను పూర్తిచేసేలా పోలీసు అధికారులు అవసరమైన సహకారాన్ని అందించాలని కోరారు. అనంతరం మెట్ పల్లి డీఎస్పీ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో బీజేపీ సీనియర్ నేత డాక్టర్ చిట్నేని రఘు గారు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధమని పేర్కొన్నారు. అర్హులై ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతీ ఒక్క పట్టభధ్రులు తమ విలువైన ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట బీజేపీ పట్టభధ్రుల ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా కన్వీనర్ ఒడ్డేపల్లి శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ దొనికెల నవీన్, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుకెందర్ గౌడ్, నాయకులు డాక్టర్ వెంకట్ రెడ్డి, మిట్టపల్లి కృష్ణమూర్తి, బొడ్ల రమేష్, సుంకెట విజయ్, రాజ్ పాల్, 15వ వార్డు బీజేపీ ఇంఛార్జి అరిగేల రాకేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# శివోహం... శివోహం...

**-ఆడంబరంగా మహాశివరాత్రి ఉత్సవాలు.**
**-శ్రీబోలెనాథ్ కర్బాల దేవస్థానంలో శివసంకీర్తన**
**-దీపాల కాంతులతో విరజిల్లిన ఆలయాలు..**
**-రాత్రిపూట జాగరణ భజన సంకీర్తనలు చేసిన భక్తులు**





**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27 :** హరినామ స్మరణతో ఆలయాలు మారుమోగాయి. హిందువులు ఆరాధ్యంగా పూజించే పరమ శివునికి ఉపవాసాలు జాగరణలతో భజన సంకీర్తనలు చేస్తూ అతి ప్రధానమైన పూజ మహాశివరాత్రి పర్వదినం శివరాత్రి పర్వదిన ఉత్సవాలు జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపూర్, యామపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి,కోమటికోండాపూర్,కేశాపుర్,కోజన్ కోత్తుర్, వర్షకోండ, డబ్బ, అమ్మకపెట్,ఇబ్రహింపట్నం గ్రామలలోని శివాలయాలు శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తుల దాకిడితో కిక్కిరిసాయి. ఆలయ కమిటిలు భక్తుల దర్శనం కోసం అన్ని ఏర్పాట్లు చేయగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. రాత్రి 12 గంటల వరకు జాగరణ చేసి ఉపవాస దీక్షను ఆచరించారు.గురు వారం ఆయా గ్రామాల్లోని శివాలయం లో వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్ర మం జరిగింది. బర్దిపూర్ గ్రామంలో శ్రీ బోలేనాథ్ కర్వాల్ ఆలయం లో అతి పెద్ద శివలింగం శివపార్వతుల సమూహంతో కూడిన పెద్దపెద్ద ప్రతిమలకు అలంకరణ చేసి మహా శివరాత్రి ఏర్పాట్లలో భాగంగా ఆలయం లో చక్కటి పూలాలంకరణ చలువ పందిల్లు విద్యుత్ కాంతుల ఏర్పాటు చేశారు. ఆలయంలో భక్తుల సౌకర్యం కోసం కరీంనగర్ కు చెందిన హనీ ఆర్కెస్ట్రా బృందం చే శివపార్వతుల నాటక ప్రదర్శన భక్తి సంకీర్తనలు, చంటి మోహన్ యోగి ట్రస్ట్ అధినేత మోహన్ యోగి భక్తులకు ప్రవచనాలు చేసి జాగర కార్యక్రమం అనంతరం భారీ శివలింగానికి వెయ్యి లీటర్ల పంచామృతాలతో అభిషేకాలు నిర్వ హించి పంచహారతి నక్షత్ర హారతి ఇచ్చి ప్రత్యేక పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అలయకమిటి సభ్యులు, ఆయా గ్రామల భక్తులు పాల్గొన్నారు.

## చెరువులో పడి పశువుల కాపరి మృతి



**చురకలు విలేకరి, బీర్పూర్, ఫిబ్రవరి 27 :** బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామానికి చెందిన ఉయ్యాల రాజన్న(60) అనే పశువుల కాపరి తన పశువులను మేపడానికి బుధవారం వెళ్లాడు. బుధవారం సాయంత్రమైనా రాజన్న ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు రాజన్న కోసం వెతుకున్న క్రమంలో గ్రామ శివారులోని అరగుండాల చెరువులో రాజన్న మృతదేహాన్ని గుర్తించారు. ఉయ్యాల రాజన్న వికలాంగుడు అయినందున ఈత రాకపోవడంతో చెరువులో పడి మృతి చెంది ఉంటాడని తెలిసింది. రాజన్న సోదరుడు ఉయ్యాలచంద్రయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బీర్పూర్ ఏఎస్ఐ రవీందర్ తెలిపారు.

## ప్రతి ఒక్క ఓటరు ఓటుహక్కును వినియోగించుకోవాలి

**-కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 27 :** భారత రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రతి ఒక్క ఓటరు వినియోగించుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మెట్పల్లి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలోని కపోలింగ్ స్టేషన్లో ఆయన తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ప్రధాన పార్టీలో కేవలం కులాల గురించి మాట్లాడారని,పట్టభద్రుల, ఉపాధ్యాయుల సంక్షేమానికి ఏం చేస్తారో మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రతి ఒక్క ఓటరు సద్వినియోగం చేసుకొని పట్టభద్రుల, ఉపాధ్యాయుల సంక్షేమానికి పాటుపడే వ్యక్తిని ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలన్నారు.

## భోలేనాథ్ కార్బాలా అనాధ శరణాలయం ప్రారంభం



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27 :** అనాధల బాగు కోసం అక్కున చేర్చుకోవాలని లక్ష్యంతో లక్షలు వెచ్చించి నిర్మాణం చేసిన ట్రస్టు నిర్వాహకులు నలుగురికి మంచి చేరాలని, తద్వారా మరి కొంతమంది సన్మార్గంలో నడిచే వారవుతారని ఆదర్శంగా నిలిచి అనాధ శరణాలయం నిర్మించిన మేస్త్రీ ఆ అనాధ శరణాలయాన్ని ప్రారంభోత్సవానికి అతిథిగా రావడం అందరిని అబురపరిచింది. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని బర్దిపుర్ గ్రామంలో శ్రీ బోలేనాథ్ కార్బాలా ట్రస్ట్ ద్వారా నిర్మించిన అనాధ శరణాలయాన్ని గురువారం ట్రస్ట్ అధ్యక్షుడు సోంతి మోహన్ యోగి ఆధ్వర్యంలో అనాధ శరణాలయాన్ని నిర్మాణం చేసిన మేస్త్రి వెంకటేష్ ,భక్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్ యోగి మాట్లాడుతూ అందర్నీ సమానంగా చూడాలనేది తమ ట్రస్టు యొక్క ముఖ్య ఉద్దేశమని పరమశివుని ఆశీస్సులతో ఈ ట్రస్ట్ కు ఎవరైనా అనాధ పిల్లలు ఉంటే వారిని హత్తుకునీ అక్కున చేర్చుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అఖిల్,కిరణ్, వినోద్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**-మండలంలో 72.50శాతం పోలింగ్ నమోదు**

**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 27 :** రాయికల్ పట్టణంలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. రాయికల్ పట్టణంలో మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా పట్టణంతోపాటు మండల వ్యాప్తంగామొత్తం 2175 పట్ట భద్రుల ఓటర్లకు గాను 1577 మంది వినియోగించుకోగా పురుషులు 951, మహిళలు 626 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాయికల్



మండల వ్యాప్తంగా 72.50శాతం పోలింగ్ నమోదు అయింది. ఓటర్లు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఓటర్లు మండల వ్యాప్తంగా 66 మంది గాను 66 మంది ఓటు హక్కు వినియోగించి 100 శాతం పోలింగ్ నమోదు అయింది. మహాశివరాత్రి సందర్భంగా ఉన్నత విద్యల కోసం హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్ళిన పట్టభద్రులు స్థానికంగా ఉండడంతో ఓటర్ శాతం పెరిగింది. ఉదయం 11 గంటల వరకు మందకోడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం రెండు గంటల వరకు అధిక సంఖ్యలో పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై సుధీర్ రావు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**మేము సైతం......**

సాధారణ ఎన్నికల్లో నిరక్షరాస్యులు అక్షరాస్యులు ఓటు హక్కును వినియోగించుకుంటారు. అందులో భాగంగా ఓటు హక్కు అవగాహన లేక నిరక్షరాస్యులు ఓటు హక్కును వినియోగించుకోక పోలింగ్ శాతం తక్కువగా నమోదు అవుతూ ఉంటుంది. గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వికలాంగులై ఉండి ఓటు విలువ తెలుసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకొని పలువురికి ఆదర్శంగా నిలిచారు.

# అంగరంగ వైభవంగా సాంబశివుని రథోత్సవం

**-స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు విలేకరి, బుగ్గారం, ఫిబ్రవరి 27 :**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని సాంబుని గుట్ట వద్ద గల సంతాన సాఫల్య శ్రీ సాంబ శివ నాగేశ్వర ఆలయంలో గురువారం అంగరంగ వైభవంగా రథోత్సవం జరిగింది. మండలంతో పాటు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్,



ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వివిధ పార్టీల నాయకులు, స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మణ్ కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ, వివిధ పార్టీల ప్రముఖులను, నేతలను సన్మానించారు. హమాలీ సంఘం ఆధ్వర్యంలో చేసిన శుచి - రుచి కరమైన వంటకాలతో భక్తులకు, శివ దీక్షా స్వాములకు అన్నదానం చేశారు. ఒగ్గు కళాకారులు తమదైన శైలిలో నృత్య - కళ ప్రదర్శనలు నిర్వహించారు. శివ శక్తులు, శివ దీక్షా పరులు శివ తాండవంతో ఆలయం చుట్టూ రథాన్ని తిప్పుతూ భక్తులను ఎంతగానో ఆకట్టు కున్నారు. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన ఆధ్యాత్మిక ప్రముఖులు, భక్తులు స్వామి వారిని దర్శించు కొని మొక్కులు తీర్చుకున్నారు. చిన్నారులు, మహిళలు, భక్తులు స్వయంగా స్వ హస్తములచే స్వామి వారి రథాన్ని లాగి సంతృప్తి చెందారు. కాగా బుధవారం రాత్రి శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.

# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఫిబ్రవరి 27 :** మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఎండపల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంబమైన పోలింగ్ ప్రశాంతంగా కొనసాగి సాయంత్రం నాలుగు గంటల వరకు ముగిసింది. సరైనా సమయంలో అధికారులు ఎన్నికల ప్రక్రియ ఆపి వేయడంతో చాలా మంది పట్టభద్రుల ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కోకుండానే వెనుదిరిగారు. పోలింగ్ ముగిసే సమయానికి మండలంలో గ్రాడ్యుయేట్ ఓట్లు మొత్తం 1185 కి 807 ఓట్లు పొలయ్యాయి. 73 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారు లు వెల్లడించారు. అలాగే టీచర్స్ సంబంధించిన ఓట్లు మొత్తం 21 ఓట్లు ఉంటే 21(100) శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను పోలీస్ బందోబస్తు మధ్య జిల్లాలో ఏర్పాటు చేసిన ఎన్నికల కేంద్రానికి తరలించారు. ఈ కార్యక్రమం లో ఎలక్షన్ సెక్టార్ అధికారిగా స్థానిక ఎమ్మార్వో కె.రవికాంత్, ఆర్ఐ అన్వేష్ ఆయా శాఖల అధికారులు,గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటెత్తిన కరీంనగర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 27 :**

కరీంనగర్ జిల్లాలో గ్రాడ్యుయేట్ పురుషుల ఓటర్లు 42,806, మహిళా ఓటర్లు 28,739, మొత్తం 71,545 మంది ఓటర్లు ఉండగా 28,012 మంది పురుషుల ఓటర్లు, 18,235 మంది మహిళా ఓటర్లు, మొత్తం 46,247 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రాడ్యుయేట్ ఓట్ల పోలింగ్ శాతం 64.64 గా నమోదయింది.

**టీచర్స్ :**

కరీంనగర్ జిల్లాలో 2663 మంది పురుషుల ఓటర్లు, 1642 మంది మహిళా ఓటర్లు, మొత్తం 4305 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. 2409 మంది పురుష ఓటర్లు, 1462 మంది మహిళా ఓటర్లు, మొత్తం 3871 మంది ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ శాతం 89.92 గా నమోదయింది.

## ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, ఫిబ్రవరి 27 :** మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కోరుట్ల పట్టణానికి చెందిన శనిగారపు శ్రీనివాస్ గారికి మంజూరైన రూ. 1 లక్ష ఎల్ఓసీని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ బాధితుడికి అందజేశారు. ఎల్ఓసీ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు శ్రీనివాస్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్తేశ్వర స్వామి రథోత్సవం



**చురకలు విలేకరి, వెల్గటూర్, ఫిబ్రవరి 27 :** వెల్గటూర్ మండల పరిధిలోని ముత్తునూర్ గ్రామంలోని ముక్తేశ్వర స్వామి రథోత్సవం కనుల పండువగా జరిగాయి. మహా శివరాత్రి వేడుకల నేపథ్యంలో ఆలయాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో అలంకరించారు. గురువారం ఉదయం స్వామి వారి రథోత్సవం నిర్వహించారు. రథంపై ఉత్సవ విగ్రహాలు ఉంచి తాళ్లతో లాగి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఎడ్లపల్లి రాజశేఖర్ శర్మ,మాజీ సర్పంచ్ అనుమాల తిరుపతి, ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, వెల్గటూర్, ఫిబ్రవరి 27 :** ఎండపల్లి మండల మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వెల్గటూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ పోనుగోటి రాం మోహన్ రావు,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీకాంత్ రావు,జిల్లా అధికార ప్రతినిధి గుండాటి సందీప్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు పుదరి రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్,బిసి సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్,చెగ్యం మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి గౌడ్,రామిల్ల లక్ష్మణ్,కస్తూరి హరి,భూమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నీటి కాలువను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 27 :** ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు సాగునీటి కాలువలను గురువారం పరిశీలించారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం నుండి అడవి శ్రీరాంపూర్ గ్రామానికి సాగునీరు వచ్చే కెనాల్ కొందరు భూ యజమానుల అభ్యంతరాల వల్ల నీళ్లు రావడంలేదని రైతాంగానికి ఇబ్బంది అవుతుందని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా వారి ఆదేశానుసారం కెనాల్ వద్దకు వెళ్లి పరిశీలించి ఎలాగైతే అడవి శ్రీరాంపూర్ రైతాంగానికి సాగునీరు ఇవ్వగలుగుతాము అని చూసి ఇట్టి విషయాన్ని మంత్రివర్యులు గారికి మరియు ఉన్నతాధికారులకు తీసుకు వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా అధికారులు వచ్చి పరిశీలించి సమస్య పరిష్కారం చేయవలసిందిగా మన మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి సభ్యులు చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మద్దెల రాజయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, గాదం శ్రీనివాస్ ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూటు రఫీ ,ముత్తారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అనుమ సమ్మయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ తదితరులు పాల్గొన్నారు

# బృహత్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 27 :** శివరాత్రి సందర్భంగా 105 మంది పేదలకు శివరాత్రి మహాదానం పేర నిత్యవసర సరుకులు మరి బియ్యం సుమారు రెండు లక్షల 50 వేల తో పంపిణీ చేయడం జరిగింది. దీనికి సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అంటూ హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్, సభ్యులు మేడగొనివిజయ్, మల్యాల విజయ్, తదితరులు గురువారం కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో వారం రోజుల నుండి ఒక దీక్ష లా శ్రమించి ప్రతీ రూపాయి పేద కుటుంబానికి చెందేలా చేసి విజయవంతం చేశారని అన్నారు, పేదవారికి దానం చేయడం మహా పుణ్యం అని రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అలాగే దాతలు ముందుకు వచ్చి తమ వంతుగా సహాయ సహకారాలు అందించారని అన్నారు. హెల్పింగ్ హాండ్స్ ద్వారా ప్రజల సహకారంతో దాతల సహకారంతో పేదలకు బీదలకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. హెల్పింగ్ హాండ్స్ వారు తమ కార్యక్రమాలను ఒక యజ్ఞంలో చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గత వారం రోజులుగా శ్రమించినమల్యాల రమేష్ ,జబ్బార్ ఖాన్, వడ్లకొండ తిరుపతి,గీసాగోని శ్రీనివాస్, ,మల్యాల నరేష్,మిడివేల్లి రఘు, అనవేన కొండన్న, నారగోని ప్రశాంత్, జంగిలి పోచాలు, రెడ్డి చైతన్య,సయ్యద్ నజీబ్ ,బుర్ర సాయ్, దయ్యాల రాజు, కల్వల రాకేష్, మెడగోని సాయి, కొత్తపల్లి శ్రీనివాస్, కోలేటి మహేష్, కోసాన అనిల్ , ఈర్ల అజయ్ ,మల్యాల రాజు, గుంజపడుగు శ్రావణ్, ఈరగోని సాయికిరణ్ ,బుర్ర శ్రీకాంత్, నల్లెలి ఈశ్వర్, మోదుంపురం సాయ్, జిల్లాల అశోక్, గుమ్మడి ప్రకాష్ తగు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయం

**- టీపీసీసీ రాష్ట్ర లీగల్ సెల్ అధికార ప్రతినిధి న్యాయవాది వేముల రమేష్**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ ఫిబ్రవరి 27 :** ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజాంబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో టీ పీసీసీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధికార ప్రతినిధి వేముల రమేష్ న్యాయవాది తన సొంత మండలం అయిన కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు.ఈ సందర్భంగా వేముల రమేష్ న్యాయవాది మాట్లాడు తూ గ్రాడ్యుయేట్లు చాలా ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును విని యోగించుకున్నారు అని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాలయని కాంగ్రెస్ పార్టీని ప్రజలు మరియు విద్యావంతులు ఆదరిస్తున్నారని వేముల రమేష్ న్యాయవాది రాష్ట్ర లీగల్ సెల్ అధికార ప్రతినిధి పేర్కొనడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నుండి బలపరిచిన విద్యావంతుడు ఆల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఈ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ తో గెలుపొందుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు దొంత.సుధాకర్,సహకార సంఘం చైర్మన్ తిరుపతి రెడ్డి సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు, గుండారపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ కిష్టయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల. సాయికుమార్,మార్కెట్ డైరెక్టర్లు, ఉడుగే. రాజశేఖర్, యాదగిరి మరియు మండల సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# చిగురుమామిడిలో భారీగా పోలింగ్ నమోదైన పట్టుబద్రుల ఉపాధ్యాయ ఓటింగ్



**చురకలు విలేఖరి చిగురుమామిడి, ఫిబ్రవరి 27 :** చిగురుమామిడి మండలంలోని 17 గ్రామాలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పట్టు బద్రులకు మూడు పోలింగ్ బూత్లను ఏర్పాటు చేయడం జరిగింది ఉపాధ్యాయులకు ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడం జరిగింది మండలంలో 2230 పట్టుబద్రుల ఓట్లుకు 1. 275 పోలింగ్ బూతుల 775 ఓట్లకు 522 ఓట్లు పోలైనయి 2. 276 బూతుల 862 ఓట్ల గాను 579 ఓట్లు పోలైనయి 3. 277 బూతుల 593 ఓట్ల గాను 382 ఓట్లు పోలు అయినాయి మొత్తం చిగురుమామిడి మండలంలోని మూడు బూతులలో కలిసి పోలింగ్ పట్టుబద్రులు 2230 ఓట్ల గాను 1483 ఓట్లు పోలేయినాయి మండలంలో పట్టు బద్రుల ఓటింగ్ శాతం 66% 50 ... ఉపాధ్యాయుల 1. 163 పోలింగ్ బూతుల 51 ఉపాధ్యాయుల ఓట్లలో పోలైన ఓట్లు 49 .... మండలం లో ఉపాధ్యాయ ఓట్ల పర్సెంటేజ్ 96.07 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

## చిన్నారులకు బహుమతులు అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 27 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి ప్రాంగణంలో బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు పులిపాక దేవ వారు చిన్నారి నృత్య కళాకారులకు అవార్డులను ప్రముఖ కళాకారుడు దాసరి రామస్వామి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. బుధవారం రోజు రాత్రి ఈ అవార్డులను అందజేయడం జరిగింది. ఇందులో చిన్నారులు తమ ప్రదర్శనను నిర్వహించారు. అలాగే ప్రతి ఒక్క చిన్నారి తమ నృత్య ప్రదర్శనలతో ఆకర్షించారు. శివతాండవం కాళీమాత నృత్యాలను చేసి పలుపురి మనలను పొందారు. బాగా చిన్నారులు మరిన్ని ప్రదర్శనలు చేసి రాటు తేలాలని పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఆదివార స్వామి మాజీ డైరెక్టర్ భూపల్లి జ్యోతి, సురభి శ్రీధర్ సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్, కళాధర్ రెడ్డి, మట్ట రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆదివరాహస్వామి వద్ద పూజలు నిర్వహించిన ఉద్యమకారులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 27 :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కమాన్ పూర్ ఆది వరహాస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఉద్యమకారులు శ్రీ ఆదివార హస్వామి స్వామి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి కదరా కళాధర్ రెడ్డి ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్., కమాన్ పూర్ మండలం అధ్యక్షులు మట్ట రాజయ్య, ఉపాధ్యక్షులు దాసరి రామస్వామి, చందుపట్ల ప్రతాపరెడ్డి ,తదితర తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 27 :** కమాన్ పూర్ మండలం పెంచికలపేట గ్రామంలో శివరాత్రి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. నిర్వాహకులు నైట్ క్రికెట్ సర్కిల్ టోర్నమెంట్ ను పిడుగు రాజు పెగడపల్లి రాకీ ఎరువురాళ్ల శ్రీధర్ పిడుగు విష్ణు ఆవుల విజయ్ ల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో విజేత టీం గా లింగాల రాజేందర్ టీం గెలుపొందింది. బహుమతి అందజేశారు. నిర్వాహకులు పల్లె నారాయణ సిరివెన్నెల రాజు 8 వేణు ఫిల్లింగ్ స్టేషన్ ఎట్ల పవన్ కళ్యాణ్ తాళ్ల సురేష్ డీలర్ మల్లేష్ బైరి అంజయ్య గౌడ్ అన్నవేణ మల్లేష్ లింగాల కుమార్ దాడి ఎల్లయ్య పెంచలపేట గ్రామపంచాయతీ కార్యదర్శి మలమూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్‌లో ఓట్లేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి దంపతులు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఫిబ్రవరి 27 :** మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం మానకొండూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో సతీసమేతంగా ఓటు వేశారు.ఓటు వేసేందుకు ఉదయమే డాక్టర్ కవ్వంపల్లి తన సతీమణి డాక్టర్ అనురాధతో కలిసి పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. పట్టభద్రులైన ఓటర్లతో కలిసి క్యూ లైన్లో నిలబడి ఓటు హక్కును వినియోగించు కున్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పోలింగ్ సరళిని పరిశీలించారు. వివరాలను ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు. హైస్కూల్ ఆవరణ బయట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పోలింగ్ తీరుపై చర్చించారు. పట్టబద్ధులంతా ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని పార్టీశ్రేణులకు సూచించారు. మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కోంద్ర సురేష్, ఇర్ఫాన్, రామిడి శ్రీనివాస్, మడుపు ప్రేమ్ కుమార్, తాళ్లపల్లి నరేశ్, సహదేవ్, మహేందర్, ఓదెలు, తిరుపతిరెడ్డి అజహర్, మహమూద్,. రామిడి తిరుపతి, దేవయ్య, బాపురావు, శ్రీనివాస్ గౌడ్, తోట శ్రీనివాస్, మాడిశెట్టి రాజయ్య, బుర్ర శ్రీనాథ్, బుర్ర శ్రీధర్, సుభాష్, ఎడ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**శంకరపట్నంలో...**

శంకరపట్నం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కమ్మంపల్లి సత్య నారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం పోలింగ్ కేంద్రం బయట పార్టీశ్రేణులతో ఎమ్మెల్యే పోలింగ్ తీరును సమీక్షించారు. పోలింగ్ శాతాన్ని పెంచే విధంగా చూడాలని వారికి సూచించారు.ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, పార్టీ నాయకులు ఉప్పుగళ్ల మల్లారెడ్డి, బండారు తిరుపతి, గట్టు తిరుపతి, నాంపల్లి తిరుపతి, మొలంగూరి సదానందం, ఎండీ ఇషాముద్దీన్, అజయ్ , షారుఖ్ ,బొంగోని శ్రావణ్, పూరెళ్ల ప్రశాంత్, శ్రీధర్, బాడిస కృష్ణకాంత్, జంపయ్య, జంగిలి సంపత్ ,సంతోష్, పడాల తిరుపతి, తాటికొండ సదానందం, గండికోట రవి, రాజయ్య, శ్రీకాంత్, కవ్వ పద్మ,శ్రీనివాస్ రెడ్డి, నారాయణ రెడ్డి, పచ్చిమట్ల కొమురయ్య తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

**ఎల్.ఎం.డీ కాలనీలో...**

తిమ్మాపూర్ మండలానికి సంబంధించి ఎల్.ఎం.డీ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింజ్ జరుగుతున్న తీరు, సరళిని ఆయన పరిశీలించారు. పాఠశాల ఆవరణ బయట పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే మాట్లాడారు. పోలింగ్ శాతాన్ని పెంచే లా పట్టభద్రులంతా ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని, అంతేకాకుండా పోలింగ్ ముగిసే వరకూ అప్రమత్తంగా ఉండాలని వారికి సూచనలు చేశారు.తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, కొండల్ రావు, తమ్మనవేణి రమేశ్, ఎంఏ సమద్, ఆశిక్ పాషా,లక్ష్మణ్ రావు, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**గన్నేరువరంలో...**

గన్నేరువరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ సరళి, పోలింగ్ శాతం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల బయట పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి తగు సూచనలు చేశారు.గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, అలువాల కోటి, మాతంగి అనిల్, శ్రీధర్ రెడ్డి, అనంతరెడ్డి, సంగు వేణు, కటకం తిరుపతి, బి.సంపత్ రెడ్డి, నవీన్, నర్సింహారెడ్డి, బొడ్డు సునీల్,స తిప్పర్తి పరిపూర్ణచారి, దొడ్డు మల్లేశం, డి.అనిల్, జె.మహేందర్,నక్క తిరుపతి, మల్లికార్జున్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

**బెజ్జంకిలో. ..**

బెజ్జంకి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ వివరాల గురించి అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల బయట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నారెడ్డి తదితరులతో మాట్లాడుతూ తగు సూచనలు చేశారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, ఫిబ్రవరి 27 :** పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం కమాన్ పూర్ మండలంలో ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం పట్టభద్రుల ఓటర్లు 867 మంది ఉన్నారు. ఇందులో 679 మంది పట్ట భద్రులు ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఇందులో 188 మంది ఓటు హక్కును వినియోగించుకోలేదు. ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో పురుష ఓటర్లు 377 మంది, మహిళ ఓటర్లు 302 మంది వినియోగించు కున్నారు. ఓటింగ్ శాతం 78.31 గా నమోదైంది.

**ఇది ఇలా ఉండగా..**

మండలంలో టీచర్స్ ఓటర్లు 20 మంది ఉండగా.. ఇందులో 19 మంది తమ ఓటు హకును వినియోగించు కున్నారు. ఇందులో ఒక్కరూ మాత్రమే ఓటు హక్కు వినియోగించుకోలేదు. ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో పురుష ఓటర్లు 14 మంది, మహిళ ఓటర్లు 5 మంది ఉన్నారు. పోలింగ్ నమోదు శాతం 95 గా నమోదైంది.ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం కోసం కమాన్ పూర్ ఎస్. ఐ కొట్టె ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రక్రియను గోదావరిఖని టూ టౌన్ సీ. ఐ నక్క ప్రసాద్ పరిశీలించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో ఎమ్మెల్సీ పట్ట భద్రుల, టీచర్ల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఈ ఎన్నికల నిర్వాహణను తహసీల్దార్ వాసంతి ప్రత్యేకంగా పరిశీలించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 27 :** కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి గురువారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రముఖ నాయకులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకున్నారు నగరంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రముఖ న్యాయవాది కొండాడి సుధాకర్ రావు ఎంఐఎం మాజీ కోఆప్షన్ సభ్యురాలు రాఫియా సుల్తానా తో పాటు పలువురు ఓటు హక్కును వినియోగించుకున్నారు హుస్నాబాద్ లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు మానకొండూరు మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రమీల సప్తతి తోపాటు జిల్లా పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి సైతం తల ఓటు హక్కును వినియోగించుకున్నారు నగరంలోని వివిధ పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ సరలిని బందోబస్తును పోలీసు కమిషనర్ మహంతి పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ పండిలాసపతి సామాన్యులరాలిలా క్యూ లైన్ లో నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం.



## పోలింగ్ జరుగుతున్న తీరు పరిశీలన



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 27 :** పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.పెద్దపల్లి నియోజకవర్గంలో గురువారం రోజున పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి, సుల్తానాబాద్,ఎలిగేడు, జూలపల్లి పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## బిజీలో సైతం ఓటు హక్కు వినియోగం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 27 :** ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని డాక్టర్ మేకల శరణ్య మేకల మారుతి దంపతులు పేర్కొన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో వారు తమ ఓటు హక్కును గురువారం వినియోగించుకున్నారు. ఒకరు డాక్టర్ కాగా మరొకరు సింగరేణి లో కార్మికుడు. ఇద్దరు బిజీగా ఉన్నా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు మన జన్మ హక్కు అని ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు రాజకీయ నాయకుల భవిష్యత్తును మారుస్తుందని పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలకు ఎంపిక




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 27 :** నాలుగవ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ బేస్బాల్ పోటీలకు పాలకుర్తి మండలం యూనివర్సల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ తెలిపారు.ఈనెల 21వ తేదీన కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి బేస్బాల్ సబ్ జూనియర్స్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 27వ తేదీ నుండి మార్చి 2 వరకు సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు ఏ అఖిలేశ్వర్ , భరత్ చంద్ర, కే సిద్ధార్థలు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కల్వల సంతోష్ తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ సయ్యద్ అఫ్జల్ విద్యార్థులని అభినందించారు.

## ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత



**చురకలు ప్రతినిధి కోరుట్ల,ఫిబ్రవరి,27 :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మహమ్మద్ సుజాయిత్ అలీ అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికల ఓటు హక్కును యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సుజాయిత్ అలీ వినియోగించుకున్నారు. ఆయన వెంట షాహిద్, రషీద్,జిల్లా ధనుంజయ్ తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# "శివరాత్రి సంస్కృతిక" వేదికలో ఆకట్టుకున్న శాన్విత నృత్య ప్రదర్శన

**-కూచిపూడిలో రాణిస్తున్న చిన్నారి**
**-దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ప్రశంసలు అందుకున్న... తుమ్మల . శాన్విత**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 27 :** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మంథని నియోజక వర్గం లోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవాలయం ( కాళేశ్వరం) లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో.. నిర్వహించిన సంస్కృతిక వేడుకలలో కోల్ బెల్ట్ ప్రాంతానికి చెందిన తుమ్మల.శన్విత (కూచిపూడి) నృత్య విభాగంలో ప్రదర్శన ఇచ్చి పలువురు ప్రశంసలు అందుకున్నారు... దేవదాయ ధర్మదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, ఆలయ ఈవో బుర్రి శ్రీనివాస్ లతోపాటు అధికారుల ప్రశంసలు అందుకున్నారు .చిన్నతనం లోనే కూచిపూడి నిత్యంలో రాణిస్తున్న శాన్విత మరెన్నో కళా ప్రదర్శనలు ఇచ్చి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని వారు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు ... పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడుతున్న నేటి సందర్భంలో ప్రాచీన కళలలో రాణించడంలో ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులను గురువులను అభినందించారు. అనంతరం శాలువా మెమెంటోళ్ళతో ఘనంగా సత్కరించారు. కాగా ఈ కార్యక్రమంలో దేవదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి ఆలయ ఈవో బుర్రి శ్రీనివాస్ శ్రీకృష్ణ డాన్స్ మ్యూజికల్ అకాడమీ (వరంగల్) ఆర్గనైజర్ భ్రమరాంబ , ప్రముఖ జానపద గాయకులు తుమ్మల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో 66.50శాతం పట్టభద్రుల పోలింగ్...

**-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 96.7శాతం నమోదు**
**-చిగురుమామిడిలో బిజెపి, కాంగ్రెస్ నాయకుల మధ్య స్వల్ప ఉద్రికత**



**చురకలు విలేఖరి చిగురుమామిడి ఫిబ్రవరి 27 :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. చిగురుమామిడి మండలంలోని 17గ్రామాలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పట్టు బద్రులకు మూడు పోలింగ్ బూత్ లను,ఉపాధ్యాయులకు ఒక పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేశారు.మండలంలో 2230పట్టుబద్రుల ఓట్లుకు 275 పోలింగ్ బూత్ లో 775ఓట్లకు 522ఓట్లు నమోదు కాగా,276బూత్ లో 862ఓట్ల గాను 579ఓట్లు పోలైనయి,277 బూత్ లో 593ఓట్లు గాను 382ఓట్లు నమోదయ్యాయి. మొత్తం చిగురుమామిడి మండలంలోని మూడు బూత్ లలో కలిసి పోలింగ్ పట్టుబద్రులు 2230ఓట్ల గాను 1483 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.మండలంలో పట్ట బద్రుల ఓటింగ్ శాతం 66.50 శాతం, ఉపాధ్యాయుల 163పోలింగే బూతుల 51ఉపాధ్యాయుల ఓట్లలో పోలైన 49ఓట్లు పోలయ్యాయి.మండలంలో ఉపాధ్యాయ ఓట్ల పర్సెంటేజ్ 96.07శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. బిజెపి,కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది.ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. చిగురుమామిడిలో ఎన్నికల పరిస్థితిని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు.ఎవరికి వారే తామగెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి

**-సింగరేణి ధర అందుబాటులో లేనందునే వేరే చోట కొనుగోలు చేస్తున్నాం**
**-సింగరేణితో ఏళ్ల తరబడి ఉన్న అనుబంధం కోల్పోవాలని కూడా లేదు**
**-సింగరేణి సి &బీఎండి బలరాం నాయక్ తో పరిశ్రమల యజమాన్యం మొర**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 27 :** బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి.ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు.తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్చార్జీలతో కలిసి సింగరేణి భవన్ లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగ దారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సి &ఎండి ఎన్.బలరామ్ తెలుసుకున్నారు.దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ.. సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు.కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా మరియు విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సి& ఎండి ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు.నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటు న్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరిం చాలని కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ , జీఎం(మార్కెటింగ్) శ్రీ డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, డీజీఎంలు సురేందర్ రాజు, శ్రీవాస్తవ, అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. నవభారత్, ఐటీసీ, ఓరియంట్ సిమెంట్, అల్ట్రా టెక్ సిమెంట్, దివీస్ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

# పట్టభద్రులు కాంగ్రెస్ వైపే ఉన్నారు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 27 :** పట్టభద్రులు కాంగ్రెస్ వైపే ఉన్నారు అని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం పట్టభద్రుల ఎన్నికలు ముగిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికే ఓటు వేశారని ఆయన గెలుపు నల్లేరు మీద నడికే అని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు శ్రమతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భారీ ఎత్తున కాంగ్రెస్ వైపే ఓట్లు వేశారని రాజు అన్నారు. ముఖ్యంగా యువకులు కాంగ్రెస్ అభ్యర్థికి పోటు వేయడం జరిగిందని భారీ మెజార్టీతో నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పరి శేఖర్, ఇరుగు రాళ్ల శేఖర్, కోల నరసయ్య, బొజ్జ సతీష్ ,కోల నరేందర్, కమ్మ వోని చౌదరి, బండి శంకర్, చొప్పరి సంతు, తదితరులు పాల్గొన్నారు.

# ఘణంగా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 27 :** ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి కళ్యాణము పెద్దపట్నం ఒగ్గు కళాకారుల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగింది.ఈ సందర్భంగా మహిళా భక్తులు పూనకాలతో అగ్ని గుండాన్ని దాటే కార్యక్రమాన్ని మల్లికార్జున స్వామి చరిత్ర ఒగ్గు కథ కళాకారుల ప్రదర్శన చూడా ముచ్చటగా కన్నుల పండగా జరిగింది.స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో పాల్గొన్న భక్త కోటికి తీర్థప్రసాదాలు వితరణ చేశారు అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది.ఈ కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీల నాయ కులు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# ఓటర్లకు తప్పని నిరీక్షణ....!



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27 :** ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలు మండలంలో గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఈసందర్భంగా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పట్టబద్రులు ,ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు వినియోగించుకోవటం కోసం నిరీక్షణ తప్పలేదు. గంటల పాటు లైన్ లో వేచి చూసి తమ ఓటు హక్కును వినియెగించుకున్నారు. ఆరుగంటల వరకు పోలింగ్ జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెక్టోరియల్ అధికారి తహసిల్దార్ ప్రసాద్ పరిశీలించారు. ఉత్సాహంగా పట్టబద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# శుభాలు కురిపించే వరాల వసంతం రమజాన్

**◆రేపు తరావీహ్..ఎల్లుండి నుంచి రమజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం**

**◆పవిత్ర రమజాన్ మాసాన్ని హృదయపూర్వకంగా స్వాగతిద్దాం**



విశ్వాసులపై తన కారుణ్య వర్షాన్ని కురిపించడానికి సకల శు భాల పవిత్ర మాసం రమజాన్ మొదలు కాబోతోంది. షాబాన్ మాసం ముగియబోతోంది. రజబ్, షాబాన్ మాసాల్లో నెలవంకను చూసి... "ఓ అల్లాహ్! మమ్మల్ని రమజాన్ మాసం వరకూ చేర్చు" అని అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స) ప్రార్థించేవారు. ఈశుభాల, వరాల వసంతానికి స్వాగతం పలకడానికి షాబాన్ మాసం నుంచి మనమంతా సిద్ధం కావాలని అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స) ఉపదేశించేవారు. "ఒక శుభప్రదమైన మాసం రాబోతోంది . ఈ మాసంలో ఉపవాసాలను (రోజాలను) అల్లాహ్ మీకు 'ఫర్ద్' (విధి)గా నిర్దే శించాడు. ఈ మాసంలో స్వర్గ(జన్నత్) ద్వారాలు తెరుచు కుంటాయి. నరక (దోజక్) ద్వారాలు మూసుకుంటాయి. షైతాన్లు (ఇబ్లీస్) సంకెళ్ళతో బంధించబడతారు. వెయ్యి మాసాలకన్నా శ్రేష్టమైన, గొప్పదైన మహా రాత్రి ఈ మాసంలోనే ఉంది. పూర్తి విశ్వాసంతో, ఉత్సాహంతో రమజాన్ మాసానికి స్వాగతం చెప్పేవారు గొప్ప అదృష్టవంతులు. "ఆరాధనకు ఇది ఎంతో ముఖ్యమైన నెల" అని అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స) ఒక సందర్భంలో పేర్కొ న్నారు.ఒకసారి షాబాన్ నెల చివరి రోజున అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్(స) ప్రసంగిస్తూ "రాబోతున్న పవిత్ర రమజాన్ మాసంలో ఎవరైనా ఒక సత్కార్యం అనగా పుణ్యం చేస్తే... ఇతర మాసాల్లో 70 సత్కార్యాలు చేసిన దానితో సమానం" అని వెల్లడించారు. అనంత కరుణామయుడు, అపార కృపాశీలి అయిన అల్లాహ్ మానవులకు అందించిన పవిత్ర మాసంగా.. సమస్త శు భాలకూ నిలయమైన, సర్వ కారుణ్యాలకు ఆలవాలమైన, సహనాన్నీ, దాతృత్వాన్ని పెంచేది, పేద గొప్ప అనే తారతమ్యాలను తొలగిం చేదీ, సర్వ మానవ సమానత్వాన్నీ, సౌభ్రాతృత్వాన్నీ, పరస్పర ప్రేమాభిమానాలనూ ద్విగుణీకృతం చేసేది అయిన పుణ్య మాసంగా రమజాన్ ను పవిత్ర గ్రంథాలు ప్రస్తుతించాయి. అల్లాహ్ సమస్త మానవాళికి పదకొండు నెలలను కేటాయించి, తన కోసం రమజాన్ మాసాన్ని ప్రత్యేకించుకున్నాడు. అందుకే ఆరాధనల్లో అధికభాగం ఈ నెలలోనే నిర్వర్తించాల్సి ఉంటుంది. విశ్వాసులందరూ పవిత్ర రమజాన్ మాసంలో రోజూ ఒక భాగం అంతిమ పవిత్ర దివ్య ఖుర్ఆన్ తప్పకుండా చదవాలి. అవగాహన చేసుకోవాలి, అమలుపరచాలి, ఇతరులకు చేరవేయాలి. రాత్రి వేళల్లో తరావీహ్, తహజ్జుద్ నమాజులు చేయాలి. సజ్దా (సాష్టాంగం) చేసి అల్లాహ్ తో కన్నీటి పర్యంతమై మళ్లీ మళ్లీ జీవితంలో తప్పులు చేయకుండా దుఆ (వేడుకోలు) చేయాలి.పేదవారిని గుర్తించి జకాత్, ఫిత్రా దానాలు ఇవ్వాలి. తాఖ్ రాత్రుల్లో (బేసి రాత్రులు-21,23, 25,27,29) దైవభక్తితో ఆరాధనలు చేయాలి. ఏతేకాఫ్ లాంటి ఆధ్యాత్మిక అంశాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. ఇవన్నీ తప్పకుండా ఆచరించాలనే గట్టి సంకల్పంతో.. అల్లాహ్కు దగ్గర కావాలని దృఢమైన నమ్మకంతో...అతి పవిత్రమైన రమజాన్ మాసాన్ని ఉమ్మతే ముస్లిమా అందరం కలిసికట్టుగా హృదయపూర్వకంగా స్వాగతిద్దాం.

**ముఫ్తి మహమ్మద్ ఫియాస్ మొహియుద్దీన్**

**మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ ప్రిన్సిపాల్ రేకుర్తి కరీంనగర్**

**మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్ట్ అధ్యక్షుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా**

# కరీంనగర్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

**-పోలింగ్ స్టేషన్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 27 :** కరీంనగర్ జిల్లాలో మెదక్ ,నిజామాబాద్ -కరీంనగర్ -ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. దీంతో ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా ముగిసింది. 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు ,18 టీచర్స్ పోలింగ్ స్టేషన్లలో గ్రాడ్యుయేట్లు ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఎమ్మెల్సీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అటు అధికారులు కిందిస్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక ప్రణాళికను రచించారు జిల్లా కలెక్టర్. ఆ మేరకు ప్రశాంతంగా ఎన్నికలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపారు. కరీంనగర్ లోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఎన్నికల సామాగ్రి బ్యాలెట్ బాక్స్ ల స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచనున్నారు. ఈ మేరకు వాటిని స్వీకరించినందుకు అధికారులు రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మెదక్ నిజాంబాద్ కరీంనగర్ అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చే ఎన్నికల సామాగ్రి బ్యాలెట్ బాక్స్ లను ఎక్కడికి అక్కడ అధికారులు స్వీకరించి భద్రపరచనున్నారు. ఈ మేరకు అధికారులు తగిన ఏర్పాటు చేశారు. అంబేద్కర్ స్టేడియంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. స్ట్రాంగ్ రూముల 24 గంటల పాటు నిఘా నీడన పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. గురువారం అర్ధరాత్రి వరకు అన్ని జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూములకు చేరుకొనున్నాయి.15 జిల్లాల పోలింగ్ స్టేషన్లో నుంచి ఎన్నికల విధులను నిర్వహించిన అధికారులు, సిబ్బంది బ్యాలెట్ బాక్సులు ఎన్నికల సామాగ్రిని కరీంనగర్ అంబేద్కర్ స్టేడియానికి తీసుకురానున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీ చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు 3లక్షల 55 వేల 159 ఉన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 27 వేల 88 మంది ఉన్నారు. అన్ని జిల్లాల్లో కలిపి 499 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 274 టీచర్స్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. 93 కామన్ పోలింగ్ స్టేషన్లు ( గ్రాడ్యుయేట్స్, టీచర్స్) ఏర్పాటు చేశారు. మొత్తంగా అన్ని జిల్లాల్లో 773 పోలింగ్ స్టేషన్ల లో ఎన్నికలు జరిగాయి.

**కరీంనగర్ జిల్లాలో..**

కరీంనగర్ జిల్లాలో 71 వేల 545 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా, 4 వేల 305 మంది టీచర్స్ ఓటర్లు ఉన్నారు.మొత్తం 103 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరిగింది. ఇందులో 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు కాగా, 18 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. రెవెన్యూ డివిజన్లో వారీగా పరిశీలిస్తే కరీంనగర్ రెవెన్యూ డివిజన్లో 69 గ్రాడ్యుయేట్, 12 టీచర్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజన్లో 16 గ్రాడ్యుయేట్ 6 టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ల లో ప్రశాంతంగా పోలింగ్ సాగింది. కరీంనగర్ జిల్లాలో మొత్తం 103 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 312 మంది పోలింగ్ ఆఫీసర్లు, 36 మంది రిజర్వు సిబ్బంది, మొత్తం 451 మంది పోలింగ్ విధుల్లో పాల్గొన్నారు. . జిల్లాలో 36 మంది మైక్రో అబ్జర్వర్లు, 12 మంది సెక్టార్ ఆఫీసర్లు విధులు నిర్వర్తించారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4వరకు పోలింగ్ జరిగింది. పలు ప్రాంతాల్లో నాలుగు గంటల లోపల పోలింగ్ కేంద్రానికి చేరుకున్న వారికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు అధికారులు. ఆయా చోట్ల ఆరు ఏడు గంటల వరకు కూడా పోలింగ్ జరిగింది. పోలింగ్ ముగిసిన అనంతరం అన్ని జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో గల రిసెప్షన్ సెంటర్కు తరలించనున్నారు.

**పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

కరీంనగర్ లోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. కరీంనగర్లోని డాక్టర్ స్ట్రీట్ లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గల గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ ను సందర్శించారు. పోలింగ్ సరళిపై ప్రిసైడింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



**-ఎల్లారెడ్డిపేట మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 93,9 % పోలింగ్**

**-పట్ట బద్రుల ఎమ్మెల్సీ 66,93 శాతం పోలింగ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 27 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 93.9% పోలింగ్ జరిగింది.అదేవిధంగా పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 66.93% పోలింగ్ జరిగింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మొత్తం 82 ఓటర్లు ఉండగా 77 ఓట్లు పోల య్యాయి 93.9% పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారి బోయిని రామచంద్రం ఎంపిడిఓ సత్తయ్యలు తెలిపారు. అదే విధంగా పోలింగ్ పట్ట బద్రుల ఎన్ని కలు బూత్ నంబర్ 386లో మొత్తం 800ఓటర్లు ఉండగా 527 ఓట్లు పోలయ్యాయి 65.88% పోలింగ్ అయ్యింది,కాగా 387లో మొత్తం 641 ఓటు కాగా 429 ఓట్లు నమోదయ్యాయి 63.93% పోలింగ్ జరిగినట్లు తహసిల్దార్ బొయిని రామచంద్రం, ఎంపీడీవో సత్తయ్యలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఘటనలు జరగకుండా ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్,ఎస్ ఐ రమాకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ ఐ రమాకాంత్ తెలిపారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ సందర్శించారు.ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి సందర్శించారు.బండ లింగంపల్లి గ్రామానికి చెందిన పట్ట బద్రుల ఓటర్ నాలుగు గంటల ఒక నిమిషానికి పోలింగ్ కేంద్రాన్ని చేరుకునే లోపే పోలింగ్ సిబ్బంది నాలుగు గంటల సమయానికి గేటు మూసివేశారు.అట్టి ఓటర్ ను పోలింగ్ బూత్ లోపలికి పంపాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి కాంగ్రేస్ నాయకులు ఎడ్ల రాజ్ కుమారులు బుచ్చి లింగి సంతోష్ గౌడ్ లు పోలింగ్ సిబ్బంది ని కోరగా ఎన్నికల నిబంధనల మేరకు పంపలేమని వారు నిరాకరించారు. ఎల్లారెడ్డిపేట మండలంలో జరిగిన పోలింగ్ సరల్ని చూస్తే కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, బి ఎస్ పి పట్టబుద్రుల అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ల మద్య నువ్వా నేనా అన్నట్టు పోలింగ్ జరిగింది,

# అలరించిన వీరభద్ర ఖడ్గం



**చురకలు విలేకరి. బీర్ పూర్ ఫిబ్రవరి 27 :** బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామంలోని శివరాత్రి పార్వదినం శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి ఊరేగింపు సేవలో శివపార్వతుల ఉత్సవిగ్రహాలను ఊరేగింపుగ ఉరేగిస్తున్న ఘట్టంలో స్థానిక రాజేసుని కామన్ వద్ద.అర్చకులు చేసిన వీరభద్ర విన్యాసాన్ని వందల భక్తులు చూసి సంతోషంగా తిలకించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు,ఆలయ చేర్మెన్ కొల్లూరి.ప్రభాకర్,మాజీ సర్పంచ్.శ్రీమతి జీతేందర్.మజి ఎంపిటిసి,మల్లేశ్వరి తిరుపతి మాజీ ఉపసర్పంచ్,రమేష్,మరియు గ్రామస్థులు భక్తులు పాల్గొన్నరు.